


మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# సంబురంగా.. సాగుపనులు..!

అన్నదాతలు సాగు సంబురంగా జరుపుకొంటున్నారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండడం, సాగుకు సరిపడా నీటి వనరులు అందడం, నిరంతరం విద్యుత్‌పాటు పెట్టుబడి సాయం కూడా అందడంతో అన్నదాతలు ధీమాగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతు న్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సాధరణ విస్తీర్ణం 72వేల836 ఎకరాలు ఉండగా ఇప్పటికే 1,58,566 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా వారం,పది రోజుల్లో సాగు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.



జిల్లాలో సాగు నీటి వనరులు కూడా పెరిగాయి. వర్షాలు కూడా సాధరణం కంటే ఎక్కువగా కురిశాయి. సర్కార్ చర్యలతో సాగు విస్తీర్ణం ప్రతి ఏటా పెరుగుతూ వస్తున్నది. జిల్లా కు సంబంధించి అన్ని రకాల ఎరువులు 20,290 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయి. ఎక్కడా కూడా ఎరువులకు ఎలాంటి ఇబ్బంది లేదు. జిల్లాలో సాగు అంచనా 1,62,760 ఎకరాలు ఉండగా, ఇప్పటికే 1,58,566 ఎకరాల్లో సాగైంది. ఈ వారంలోనే అంచనాకు మించి సాగు విస్తీర్ణం పెరుగుతుంది.



– డీఏవో, వెంకటేశ్వర్లు , మహబూబ్‌నగర్

- సాధారణానికి రెండింతలు..!
- అందుబాటులో విత్తనాలు, ఎరువులు
- సాధారణానికి మించి వర్షపాతం నమోదు
- నిరంతర విద్యుత్, రైతుబంధుతో వెన్నుదన్నుగా సర్కార్

**మహబూబ్‌నగర్ జిల్లాలో 2023 యాసంగి సాగు వివరాలు**

| | |
|---|---|
| సాధారణ సాగు | 72,836 |
| సాగు అంచనా | 1,62,760 |
| ఇప్పటికి సాగైంది | 1,58,566 |

**జిల్లాలో అందుబాటులో ఎరువుల వివరాలు**

| | |
|---|---|
| యూరియా | 5534 మెట్రిక్ టన్నులు |
| డీఏపీ | 3555 మెట్రిక్ టన్నులు |
| ఎంఓపీ | 270 మెట్రిక్ టన్నులు |
| ఎస్ఎస్ | 414 మెట్రిక్ టన్నులు |
| ఇతరాలు | 10616 మెట్రిక్ టన్నులు |
| మొత్తం | 20290 మెట్రిక్ టన్నులు |



**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి26, ప్రభాతవార్త:** గతంలో కరువు కాటకాలకు నిలయంగా ఉండే పాలమూరులో నేడు జలసిరులు సంతరించుకున్నాయి. భూములు బీళ్లుగా మారి, సాగు భారమై కుటుంబం దూరమై వలస వెళ్లిన నేలలో పచ్చని మాగాణులు దర్శనమిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తీసుకుంటున్న రైతు సంక్షేమ పథకాలు, చర్యలతో సాగులో గతంలో లేనంతగా మార్పులు వచ్చాయి. స్వరాష్ట్రంలో ఏడాదికేడాది సాగు విస్తీర్ణం పెరగుతుండడమే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. 2014కు ముందు జిల్లాలో మొత్తం 26వేల ఎకరాలకు మించి సాగు విస్తీర్ణం లేని పరిస్థితి. కానీ నేడు దాదాపు 500శాతానికి పైగా సాగు విస్తీర్ణం పెరిగింది.

**సమృద్ధిగా భూగర్భజలాలు..**

మిషన్ కాకతీయ పథకాలు సత్ఫలితాలు ఇవ్వడం, చెక్ డ్యాంలతో భూగర్భ జలాలు పెరగడంతో సాగు నీటి వనరులు పుష్కలంగా ఉన్నాయి. పదేండ్ల కిందట 20మీటర్ల లోతులో ఉండే భూగర్భ జలాలు ప్రస్తుతం 10మీటర్ల లోతు లోపే అందుబాటులో ఉన్నాయి. వర్షాలు కూడా సాధరణానికి మించి కురవడంతో జిల్లాలో సాగునీటి వనరులు పెరిగాయి. చెరువులు, కుంటల్లో వర్షపు నీరు చేరదంతో గ్రామాలకు నీటి కొరత తీరనున్నది. ప్రస్తుతం వేసవి దగ్గర పడుతున్నా జిల్లాలోని మెజార్టీ చెరువుల్లో జలకళ ఉట్టిపడుతుండడం విశేషం. జిల్లాలో రూ.170 కోట్లతో 27చెక్ డ్యాంలు పూర్తి చేయడంతో దాదాపు 5వేల బోర్లు రీచార్జి అయ్యాయి. నేడు ఎక్కడ చూసినా చెక్ డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి. ఒక్క దేవరకద్ర నియోజకవర్గంలోనే తెలంగాణ వచ్చాక దాదాపు 35వేల ఎకరాలకు పైగా చెక్ సాగు విస్తీర్ణం పెరిగడం విశేషం.

**సర్కార్ చేయూత..**

సర్కార్ చర్యలతో వ్యవసాయం పండుగలా చేస్తున్నారు రైతన్నలు. గతంలో సాగునీరు లేక, పెట్టుబడి చేతకాక, వ్యవసాయం చేయలేక వలస వెళ్లిన జనాలు నేడు సొంతూళ్లకు చేరుతున్నారు. ఉచిత కరెంట్‌తో విద్యుత్ బిల్లుల బాధ లేదు. మోటార్లు తీసుకొని పోయే దుస్థితి అసలే లేదు. రైతుబంధుతో వ్యవసాయం రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. ఏడాదికి ఎకరాకు రూ.10వేల చొప్పున పంట పెట్టుబడి సాయం అందిస్తుండడంతో సంబురంగా వ్యవసాయం వైపు సాగుతున్నారు. దీనికి తోడుగా విత్తనాలు ఎరువులకు సబ్సిడీలు ఉండడంతో నిర్భయంగా పొలం పనుల్లో నిమగ్నమవుతున్నారు.

అందుబాటులో ఎరువులు..

## వెంకన్న ఆలయానికి వెలుగులు..!

- మాట ఇచ్చిన 12గంటల్లోనే నెరవేరిన హామీ
- మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన అర్చకులు

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** పిల్లల మర్రి రోడ్డులో ఉన్న కాటన్ మిల్లు యాజమాన్యం కరెంట్ బిల్లు చెల్లించకపోవడంతో అక్కడున్న వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఈనెల 22నుంచి విద్యుత్ సరఫరా నిలిచి నిత్య పూజలకు విద్యుత్ సరఫరా నిలిచి నిత్య పూజలకు ఇబ్బంది తలెత్తింది. శనివారం రాత్రి పూజారులు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి విషయం తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి 24గంట్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించడంతోపాటు బోరు గోశాలకు షెడ్డుతో సహా ఆలయాభివృద్ధికి రూ.10లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వెంటనే విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడిన మంత్రి ఆదివారం సాయంత్రం వరకు ఆలయానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని ఆదేశించారు. మంత్రి ఆదేశం మేరకు 24గంటల్లోపే దేవాలయానికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. అడిగిన వెంటనే ఆలయానికి విద్యుత్ సమస్య పరిష్కరించడంతో బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు రాఘవేందర్ శర్మ,శ్రీకాంత్ శర్మ పలువురు పూజారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక ఆలయానికి విద్యుత్ సరఫరా రాదేమో అనిపించిందని ఆలయ అర్చకులు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చేతులెత్తయడంతో దిక్కు తోచని స్థితిలో ఉండిపోయామన్నారు. చివరి ప్రయత్నంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ దృష్టికి తీసుకెళ్లడంతో మాట ఇచ్చిన 6గంటల్లోపే ఆలయానికి విద్యుత్ వెలుగులు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. కరెంట్ వెలుగులు చూసిన తర్వాత తమకు ఆనందభాష్పాలు వస్తున్నాయని, మంత్రికి భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తున్నామన్నారు.



విద్యుత్ వెలుగుల్లో పిల్లల మర్రి రోడ్డులోని వేంకటేశ్వర స్వామి ఆలయం



శనివారం ఆలయ సిబ్బందికి హామీ ఇస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## అభివృద్ధి చూసి బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు..

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** గోపాల్‌పేట మండల కేంద్రానికి చెందిన జోగు సంజీవ ఆధ్వర్యంలో 25 మంది వివిధ పార్టీలకు చెందిన యువకులను ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోదండం, బీఆర్ఎస్ నేతలు తిరుపతయ్య యాదవ్, కోటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి

## రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలుపుదాం..

- పూర్వ విద్యార్థులు, సిబ్బంది మరింత సహకారం అందించాలి - కళాశాల అభివృద్ధికి నా పూర్తి సహకారం
- డాక్టర్ బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** జడ్చర్ల డాక్టర్ బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సుదీర్ఘ చరిత్ర ఉన్నదని కళాశాలను అన్ని విధాలుగా రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తెలిపారు. ఆదివారం బీఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పూర్వ విద్యార్థుల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలకు న్యాక్ బృందం రానున్న నేపథ్యంలో పూర్వ విద్యార్థులు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. న్యాక్ బృందం ఏ++ గ్రేడ్ వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కళాశాల అభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని, తన సొంత నిధులు కూడా వెచ్చించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను సన్మానించారు. ఎమ్మెల్యే ముందుగా కళాశాలలో వసతులు పరిశీలించారు. తెలంగాణ బొటానికల్ గార్డెన్ సందర్శించారు. ప్రొఫెసర్ సదాశివయ్య ఎమ్మెల్యేకు గార్డెన్‌లో మొక్కల ప్రత్యేకతలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అప్పీయ చిన్నమ్మ, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు పాలాది రామ్మోహన్, కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఉమాశంకర్‌గౌడ్, నందకిషోర్ పాల్గొన్నారు.



కళాశాలను సందర్శిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

## శ్రీ కాశీ అన్నపూర్ణదేవి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గద్వాల తిరుపతి క్షేత్రం శ్రీ కళ్యాణలక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీ కాశీ అన్నపూర్ణదేవి అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, ఛైర్మన్ చేతుల మీదుగా ప్రారంభించారు. వారి చేతుల మీదుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల సంరక్షకులకు అన్నం వడ్డించారు. కమిటి సభ్యులు ఎమ్మెల్యే, ఛైర్మన్‌లను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలను ఎమ్మెల్యే సన్మానించారు. శ్రీ కళ్యాణలక్ష్మి వెంకటేశ్వరస్వామి ట్రస్టువారు మాట్లాడుతూ ఓం నమో వెంకటేశాయ కలియుగదైవం ఆ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో గద్వాల ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేద ప్రజలకు, వారి సంరక్షణ కొరకు వచ్చిన వారికి సుమారు 200ల మందికి మా ట్రస్టు ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మరికొన్ని సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని, తమకు తోచిన వంతుగా సహాయం చేసి ఆ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు పొందాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతిరోజు ప్రతినిత్యం ఏదో విధంగా పేద ప్రజలు చికిత్స పొందడం జరుగుతుంది. వారివెంట వారి సంరక్షకులుగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి రావడం జరుగుతుంది. వారి ఆకలి తీర్చడానికి గద్వాల తిరుపతి క్షేత్రం ట్రస్టు దేవస్థానం వారి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పదానం అన్నారు. ఇది కొద్ది రోజులకే పరిమితం కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించే విధంగా ఈ కమిటీ సభ్యులు కృషి చేయాలని కోరారు. కరోనా కష్ట సమయంలో కూడా మేము ఆసుపత్రికి వచ్చే రోగులకు రోగుల సంరక్షకులకు ప్రతిరోజు 500,600 మందికి పైగా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలంటూ డబ్బులు వృధా చేసుకోకుండా ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములై నలుగురికి అన్నంపెట్టి సహకరించే విధంగా తమ ఆలోచన విధానాలను మార్చుకోవాలని సూచించారు. ఈ తిరుమల క్షేత్రం దేవస్థానం ట్రస్టు వారికి నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీధర్‌గౌడ్, ఎంపిపి విజయ్, వైస్ ఛైర్మన్ బాబర్, కౌన్సిలర్లు మురళి, నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, దౌలు శ్రీను, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఉపాధ్యక్షుడు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుధాకర్, కురుమన్న, పవన్‌యాదవ్, పూడూరు చిన్నయ్య, రాజు, వెంకటేష్, డాక్టర్లు గద్వాల తిరుపతి క్షేత్రం దేవస్థానం ట్రస్టు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



ఆసుపత్రిలోని రోగుల సంరక్షకులకు అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

## ఘనంగా మల్లయ్య పండుగ..



ఉత్సవాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** తిమ్మాజిపేట మండల పరిధిలోని ఎదిరిపల్లి గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం మల్లయ్య పండుగను అంగరంగా వైభవంగా కొనసాగించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మల్లయ్య పండుగను ప్రధాన అర్చకులు చేతుల మీదుగా వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగా వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం చూసేందుకు యాదవ సోదరులు పెద్ద ఎత్తున హజరయ్యారు. స్వామి వారి కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపులు ప్రజలు వినియోగించుకోవాలి:ఎమ్మెల్యే




మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే

**జడ్చర్ల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు శివాజీనగర్ ఉర్దూ మీడియం పాఠశాల ఆవరణలో ఆల్ ఇండియా మానవత్వ సందేశ సమితి వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత వాసులు ఈ ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డాక్టర్ల పర్యవేక్షణలో నిర్వహిస్తున్న క్యాంపులో రోగులకు ఉచితంగా వైద్యంతో పాటు మెడిసిన్ కూడా అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మన్యంకొండలో తిరుచ్చిసేవపై ఊరేగిన వెంకటేశ్వరస్వామివారు

- అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం
- దాసంగాలతో స్వామివారికి భక్తుల నైవేధ్యాలు

**దేవరకద్ర,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరి నామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది.ఈసేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషే కాలు, అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామివారిని మళ్ళీగర్భగుడిలోకి తీసుకెళ్ళారు.అక్కడ వివిదపూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**స్వామివారికి దాసంగాలు..**

స్వామి వారి ఉత్సవాలు ముగింపుదశకు చేరడంతో భక్తులు మన్యంకొండకు విశేషదినాలలో అధిక సంఖ్యలో వస్తున్నారు. ఈ సందర్భంగా కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు స్వామివారికి ప్రీతిపాత్రమైన దాసంగాలను సమర్పించి స్వామివారిని దర్శించుకొన్నారు.మరికొంతమంది తలనీలాలు సమర్పించారు.ఆదివారం కూడ సెలవుదినం కావడంతో భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. దీంతో మన్యంకొండలో భక్తుల రద్దీ కనిపించిం ది. వివిధ ప్రాంతాలనుండి శివరాత్రి సందర్భం గా దేవస్థానానికి వచ్చిన భక్తులు తమ ఉప వాసదీక్షలను విరమించారు.



మహామంగళహారతి ఇస్తున్న అళహరి



తిరుచ్చిసేవ నిర్వహిస్తున్న పురోహితులు

## మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్‌ను సన్మానించిన ముదిరాజ్‌సంఘం నాయకులు



**దేవరకద్ర,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** దేవ రకద్ర వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజ యవెంకటేశ్‌ను ఆదివారం స్థానిక ముదిరా జ్‌సంఘం నాయకులు ఘనం గా సన్మా నించారు. దేవరకద్రలోని తెలుగువాడలో నున్న నరసింహ్మాస్వామి దేవస్తానం వద్ద ఈ సన్మానకార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మెన్ విజ యవెంకటేశ్‌కు పూలమాలలు వేసి శాలు వాలతో ఘనం గా సత్కరించారు. స్వీట్లు తినిపించి ఓ సంబరంలా ఈ సన్మానమహోత్స వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముది రాజ్ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజమూరి శ్రీనివాసులు,జిల్లా నాయకుడు రఘువీరవర్మ, నాయకులు వెంకట్రాములు,బుచ్చన్న, చెన్నప్ప, నరేశ్,టైలర్ లక్ష్మీనారా యణ,అంజనేయులు, జి.నరేశ్,అంజి, అంజనేయులు,జంగం కొండన్న,రాములు,ఊషన్న,సాయిలు,చంధ్ర,నరహరి,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో కమాన్ చౌరస్తాలో బొడ్రాయి ప్రతిష్ట..

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో కమాన్ చౌరస్తాలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సం ఉంటుందని 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి మార్చి 1వ తేదీ వరకు పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. నేడు ఉదయం 11గంటలకు గణపతి పూజ, ఋత్విగ్వరణం, యాగశాల ప్రవేశం, రక్షా బంధనం, నవగ్రహ సహితవాస్తు పూజ, సర్వతోభద్ర మండలి పూజ, యోగిని పూజ, జలాధివాసం అగ్ని ప్రతిష్ట, పర్యగ్నికరణం, మంగళహారతి, 28వ తేదీన ఉదయం 9గంటల నుండి ఆవాహిత దేవతా పూజలు, హోమాలు. ధాన్యాదివాసం, శయ్యాధివాసం, మంగళహారతి, 1వ తేదీన ఉదయం 8గంటల నుండి ప్రతిష్టా హోమాలు, మహాస్వపనం, యంత్రం ప్రతిష్ట, మహాబలి, పూర్ణాహుతి, ఆశీర్వచనం ఈ పూజ కార్యనరకమాలకు బొడ్రాయి ప్రతిష్ట లో భక్తులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొని ఆశీతలాదేవి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## దేవరకద్రలో కల్వకన్నయ్యశెట్టికి ఘనసన్మానం



**దేవరకద్ర,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం రాత్రి స్థానిక ఆర్యవైశ్యనాయకుడు కల్వకన్నయ్యశెట్టిని ఘనంగా సన్మానించారు. నారాయ ణపేట జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కల్వకన్నయ్యశెట్టిని ఎన్ను కొన్న సందర్భంగా స్థానిక వాసవిమాత అలయంలో ఆర్యవైశ్య సంఘం అధ్వ ర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా కల్వకన్న య్యశెట్టి దంపతులను ఘనంగా సన్మా నించారు.పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యసంఘం నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.అర్చకుడు హరిశంకశర్మ దంపతుల అధ్వర్యంలో కూడ కల్వకన్నయ్యశెట్టి దంపతులను ఘనంగా సన్మానించారు.

## ఘనంగా యువ నాయకురాలు డికె స్నిగ్ధారెడ్డి జన్మదిన వేడుకలు



**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని బాల సదనములో డికె స్నిగ్ధారెడ్డి యూత్ ఆధ్వర్యంలో జోగు లాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధారెడ్డి జన్మదిన వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ టపాల క్రిష్ణవేణి రామాంజనేయులు, గద్వాల పట్టణ అధ్యక్షులు బండల వెంకట్రాములు పాల్గొని పిల్లలతో కలిసి కేక్ కట్ చేయ డం జరిగింది. కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ రజక జయ శ్రీ, మాజీ కౌన్సిలర్లు భాస్కర్‌యాదవ్, తుమ్మల నర్సింహులు, టిఎన్‌ఆర్ జగదీష్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెమలికంటి రామాంజనేయులు, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గోసాయి హరిప్రసాద్, చాకలి నర్సింహులు, సాయి, ప్రవీణ్, రంజిత్, మోహన్ యాదవ్, ప్రమోద్, ప్రదీప్, శివశంకర్, డికె స్నిగ్ధారెడ్డి యూత్ తదితరులు పాల్గొన్నారు.

## జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ



**పదర,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** పదర మండల పరిధిలోని ఉడిమిళ్ల గ్రామానికి చెందిన కేతావత్ గోరి వారి గుడిసె ప్రమాదవశాత్తు శుక్రవా రం కాలిపోవడంతో వారికి అండగా జీబీఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం మద్దిమడుగు ఆలయ కమిటి ఛైర్మన్ డా. విష్ణుమూర్తి, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ వారికి 50 కేజీల బియ్యం, 2 కేజీల నూనె, 2 కేజీల ప ప్పు, 2 కేజీల ఉల్లిగడ్డ, చింతపండు తది తర నిత్యావసర సరుకులు, కూరగాయ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చి మనందరికి జీబిఆర్ చారిటబుల్ ట్రస్టు ఎప్పుడు కూడా అండగా ఉంటుందని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని అన్ని విధాలుగా ఆదుకుని వారికి తోడుగా ఉంటామన్నారు. బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షు లు రాజు గద్దల, గ్రామ రైతు కమిటి అధ్యక్షులు దుద్యానాయక్, డిప్యూటి సర్పంచ్ శివ, వెంకటల క్ష్మి,నల్లగొండ రవి, వెంకటనర్సు, గద్దల పర్వతాలు, గోవిందు, కృష్ణ, లాలయ్య, వెంకటయ్య, రవినాయక్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ బయలుదేరిన బీఎస్పీ సైన్యం...



**వీపనగండ్ల,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** ఆదివారం అలంపూర్ లో బీఎస్పీ కోసం చేపట్టిన బహుజన సమాజ్ పార్టీ సభకు వీపనగండ్ల మండల కేంద్రం నుండి అన్ని గ్రామాల కార్యకర్తలను కలుకొని ఆదివారం మీటింగ్ కు బయలుదేరడం జరిగింది, వీపనగండ్ల గ్రామ బీఎస్పీ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ రావాలన్న అదే విధంగా ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందాలంటే నిరుద్యోగులకు రూ.10లక్షల ఉద్యోగాలు కావాలనుకుంటే, పోడు భూములకు పట్టాలు కావాలంటే ఇంటింటికి ఎకరం భూమి పేదవాళ్లకు పంచాలంటే అది ఒక బీఎస్పీ అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ ఆధ్వర్యలో అమలవుతుందని అన్నారు. ఆర్.ఎస్.ప్రవీణ్ సారథ్యంలో అలంపూర్ మహాసభకు ప్రజలు, యువత పెద్దఎత్తున తరలిరావాలని ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా వైస్ ప్రెసిడెంట్ విజయ్, సెక్రటరీ గద్దమీది శివ, జనరల్ సెక్రటరీ తప్పెట కృష్ణయ్య, జనరల్ సెక్రటరీ గద్దమీది శ్రీరాములు, ప్రవీణ్, అభిషేక్, తిరుపతయ్య,. రాములు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్సీయులో ఎస్ఎఫ్ఐ గెలుపుపై హర్షం..



**వీపనగండ్ల,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల కు జరిగిన ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి విజయం సాధించడం పట్ల వీపనగండ్ల మండల ఎస్ఎఫ్ఐ కమిటీ పక్షాన రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్సీయు జరిగిన ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి, మతోన్మాద ఏబీవీపీ ని ఓడించడం శుభపరిణామం అన్నారు. విద్యార్థుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తూ నూతన జాతీయ విద్యా విధానం రద్దు రద్దుకు ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. రామకృష్ణ మాట్లాడుతూ హెచ్సీయు జనరల్ సెక్రటరీగా ఎన్నికైన కృప మారియా జార్జ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ 991 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు.

# శ్రీ చెన్నకేశవ స్వామి కమ్యూనిటీహాల్‌కు నిధులు మంజూరు చేయాలి..

**వీపనగండ్ల,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** వీపనగండ్ల గ్రామంలో ఉన్న మాల కమ్యూనిటీకి సంబంధించిన శ్రీ చెన్నకేశవ స్వామి కమ్యూనిటీ హాల్ కు 6/03/2018 అప్పటి మాజీ మంత్రి జూపల్లి కృష్ణరావు వీపనగండ్ల గ్రామం మాల కమ్యూనిటీ సోదుల విజ్ఞప్తి మేరకు కమ్యూనిటీ హాల్‌కు వనపర్తి జిల్లా కలెక్టర్ ద్వారా రూ.5లక్షలు మంజూరు చేయించారు. రూ.5లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్ బేస్మెంట్, పిల్లర్స్, స్లాబ్ వేయడం జరిగింది. రూ.5లక్షలు స్లాబుకే సరిపోయాయి నిధులు సరిపోక కమ్యూనిటీ మాల్ అప్పటినుండి ఇప్పటి వరకు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న కమ్యూనిటీ హాల్ పూర్తి నిర్మణం చేయాలని స్థానిక ప్రజా ప్రతినిధుల ద్వారా అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే బీరం హర్షవర్దన్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధుకు కమ్యూనిటీ హాల్ పూరినత చేయడం కొరకు అవసరమైన నిధుల కోసం ప్రతిపాదన పంపించివలసిందిగా



శ్రీచెన్నకేశవ స్వామి దేవాలయం ఆవరణలో ఆవులు

చెప్పడం జరిగింది. కానీ నేటి వరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఎలాంటి నిధులు మంజూరు కాలేదని వీపనగండ్ల గ్రామంలో ప్రతి కమ్యూనిటీ సోదరులకు కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఉండడం వలన వారి కమ్యూనిటీ కి సంబంధించిన కార్యక్రమాలు చేయడం కమిటీహాల్ ఉపయోగపడుతున్నాయి కానీ వీపనగండ్ల గ్రామంలో ఉన్న మాల కమ్యూనిటీ సోదరులకు కమ్యూనిటీహాల్ లేకపోవడం వలన చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున స్థానిక ప్రజా ప్రతినిధుల చొరవ తీసుకొని ఎమ్మెల్యే ద్వారా నిధులు మంజూరు చేయించి కమ్యూనిటీ హాల్ పూర్తి చేయడం కోసం సహకరించాలని కోరారు. వీపనగండ్ల గ్రామానికి చెందిన మాలకమ్యూనిటీ సోదరులు జెట్టి చిన్నకురుమయ్య, జెట్టి సింగోటం,, జెట్టి సూర్యనారాయణ, ఏటూరి రవీందర్, దాస్, బక్కి చిన్న కృష్ణ, ఏటూరు చెన్నయ్య, జెట్టి వెంకటస్వామి, కేశవులు, బక్కి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తూర్పిటి బలరాముడు 15వ వర్ధంతి



తూర్పాటి బలరాముడు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిసునతన్న బీజేహెచ్ఎస్ నాయకులు

**వనపర్తి రూరల్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** బేడబుడగ జంగం హక్కు ల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా 4వ వారునడ పరిధిలోరి నర్సింగాయిపల్లి నరగామంలో తూ ర్పాటి బలరాముడు విగ్రహం దగ్గర ఆయన 15వ వర్దంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేహెచ్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గగనం మంతప్ప, బీజేహెచ్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరవాటి శ్రీనివాసులు, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు గగనం వర్దంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి బలరాం సతీమణి తూర్పాటి అలివేలమ్మ, కూతురు మాణక్యమ్మ, తమ్ముగు హనుమంతు బలరాముడు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గగనం మంతప్ప, సిరివాటి శ్రీనివాసులు మాట్లాడుతూ తూర్పాటి బలరాముడు బీజేహెచ్ఎస్ ఆవిర్భావందినం నుండి ఒక వ్యక్తిగా ఒక శక్తిగా పని చేస్తూ నరగామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బేడ బుడగ జంగాల గడపగడపకు చేరి ఉద్యమ స్ఫూర్తి నింపుతూ పాటు పాడుతూ ప్రజలను ఉత్తేజ పరుస్తూ సభలకు వేలాదిగా తరలిస్తూ బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి ని 4రాష్ట్రాల్లో 4దిశల విస్తరించేలా చేసిన మహానేత తూర్పాటి బలరాముడు అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకై బీజేహెచ్ఎస్ ఎల్లప్పుడు పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరివాటి మసికొండ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎడవల్లి భాస్కర్, రాష్ట్ర కార్యదర్శి తూరానపటి హనుమంతు, రాష్ట్ర సహాయ కార్యదర్శి గగనం రాజు, రాష్ట్ర నాయకులు గగన ముత్యమయ్య. యూత్ కోఆర్డినేటర్ సిరిగిరి శివ, జిల్లా ఉపాధ్యక్షులు గగనం శ్రీనివాసులు, సీనియర్ నాయకులు డొక్కా వెంకటరాములు, జిల్లా యూత్ అధ్యక్షులు కడమంచి శేఖర్, ఎడవల్లి వెంకటేష్, బీజేహెచ్ఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు గగనం దుర్గమ్మ, వానరాసి శాంతమ్మ, వానరాసి శాంతమ్మ, వానరాసి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతున్నాయి..



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ అధినాయకుడు రాహుల్ గాంధీ దేశవ్యాపనతంగా చేపట్టిన హాత్ సే హాత్ పాదయాత్రలొ ప్రజలతో మమేకమై కలుస్తూ ప్రజా సమస్యలను గడపగడపకు చేరవేస్తూ ప్రజల పక్షాన నిలబడి నిరంతరం పోరాటం చేస్తున్నారని ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్ అధినాయకులు రాహుల్ గాంధీ సూచన మేరకు రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఎఐసీసీ నాయకులు మాజీ మంత్రి డా.చిన్నారెడ్డి ఆదేశానుసారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి క్యాలెండర్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు ప్రభుత్వాలు ప్రజల్ని ఏవిధంగా మభ్యపెడుతున్నాయో గోడపత్రిక ద్వారా ప్రజలకు చేరవేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్య పెడుతూ సంక్షేమాన్ని మర్చిపోయారని అన్నారు. ఎన్నికలే లక్ష్యంగా ఆచరణకు సాధ్యంగాని హామీలు ఇస్తూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ రుణమాఫీ చేయకుండా రైతులను నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ప్రభుత్వ సొమ్మును కాజేస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి మాత్రమే కనపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా అధ్యక్షులు గంజాయి రమేష్, సీనియర్ నాయకులు డా.నరేందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నాగేశ్వర్, బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ వనపరిత సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పొలిశెట్టి ప్రతాప్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ యాదవ్. చిట్యాల లింగస్వామి పటేల్, అజీమ్, శరవంద, డౌస్. ఎల్లగౌడ్, రాజు గౌడ్, అశోక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# 12,26 వార్డులలో పర్యటించిన మున్సిపల్ ఛైర్మన్

**మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్న ఛైర్మన్ కేశవ్**





వార్డుల్లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ఆదివారం ఉదయం గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 12,26వ వార్డులలో వార్డు వాక్ కార్యక్రమం నిర్వహించి వార్డులలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ పర్యటించి వార్డుల్లో నెలకొన్న సమస్యల గురించి కాలనీ వాసులను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఛైర్మన్ కేశవ్ మాట్లాడుతూ వార్డులలో ఎక్కడైనా పైప్‌లైన్ కొరకు తవ్విన గుంతలు ఉన్నా వెంటనే పూడ్చివేయాలన్నారు. డ్రైనేజీల వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాటిని మరమ్మతులు చేయడం, మురుగు కాలువలు, చెత్త చెదారం ఎప్పటికప్పుడు ఎక్కడ లేకుండా వార్డు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జవాన్లకు ఆదేశించడం జరిగింది. మీకు ఎలాంటి సమస్యలు ఉన్న మాదృష్టికి తీసుకొచ్చిన వెంటనే పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు ఛైర్మన్ కేశవ్ హామీ ఇవ్వడం జరిగింది. మీమీ వార్డులలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఎక్కడ ఉన్న మా దృష్టికి కాని మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది తీసుకువస్తే వాటిని ప్రత్యేక బృందాలతో పట్టించి దూర ప్రాంతాలకు తరలించడం జరుగుతుందని ఛైర్మన్ కేశవ్ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జమాన్‌సింగ్, కెడిఆర్ నరింహులు, రంజిత్‌కుమార్, రఘు,జమన్న, కాలనీ వాసులు, మున్సిపాలిటీ, అధికారులు, ఏఈ నితీష్‌రెడ్డి, లైన్‌మెన్ శ్రీనివాసులు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ మన్సూర్, రహమాన్, రంగన్న, జవాన్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 13వ రోజు హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర





హాత్ సే హాత్ జోడో అభియాన్‌లో కాంగ్రెస్ నాయకులు

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** 13వ రోజు హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర ఆదివారం కొనసాగింది. ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం విద్వేషాన్ని వదలండి, భారతదేశాన్ని ఏకం చేయండి అనే నినాదాలు చేస్తూ యాత్రకు ముందుకు సాగిందతి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మతాల మధ్య, కులాల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారన్నారు. అందరు కలిసి మెలిసి జీవించాలని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి ఆడబిడ్డకు రూ. 500లకే గ్యాస్ ఇస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఎవరైనా పేదలు ఇల్లు కట్టుకోవాలంటే వారికి రూ. 5 లక్షలు ఇస్తామని, ఆరోగ్యశ్రీ మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గెర నారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గట్టు గౌస్, సీనియర్ కౌన్సిలర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జమాల్, జిల్లా అధికార ప్రతినిధి నందు, గద్వాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర, డిసిసి జనరల్ సెక్రెటరీ అలెగ్జాండర్, జిల్లా మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు కిఫాయత్, బంగ్లా షశ, కౌసర్‌బేగ్, జంగిర్, బీసన్న, మైను, రమేష్, మభశ, వినీద్, రాము, అతిక్, బాబా, అమ్మే, అజ్మత్ అన్సర్ దోలత్ వహీద్ నిజాం తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకలో మంత్రి నిరంజన్ రెడ్డి..



**ఖిల్లాఘణపురం,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మానాజిపేట గ్రామ నివాసి గాలన్న కుమారుడి పెళ్లి వేడుకలో ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. రజక సంఘం నాయకులు గాలన్న గోవాలో పెద్ద కాంట్రాక్టర్ గా పేరు పొందా డు. మంత్రి నిరంజన్ రెడ్డి తో ఫోటోలు దిగడానికి ఆసక్తి కనబరి చారు. రెసెప్షన్ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా స్థాయి పోటీలు..

**మహబూబ్‌నగర్ ప్రతినిధి,ఫిబ్రవరి 26,ప్రభాతవార్త :** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 24న మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి సోమవా రం జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా సైన్స్ అధికారి బి శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు అంశాలైన రంగోళి,ఉ పన్యాసం,వ్యాసరచన,క్విజ్ మొదలైన వాటిలో విజేత లుగా నిలిచిన వారికి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగ డ్డ సమీపంలోని ఆర్‌వీఎం మీటింగ్ హాల్‌లో సోమవారం ఉదయం 11గంటలకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## గండీడ్‌లో ఘనంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**గండీడ్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** గండీడ్ మండల కేంద్రంలోని చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం కొండా మాధవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు 45 చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షు లు ప్రభునాయక్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి కేసారం విజయకు మార్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కెవిఆర్ ఫౌం డేషన్ మండల కో ఆర్డినేటర్ వెంకటయ్యగౌడ్, దళిత మోర్చా మం డల అధ్యక్షులు కావలి నరసయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కాకి నరేష్, యువకులు సాయి, శ్రీనివాస్, గొప్యనాయక్, వెంకటేష్, కుర్మయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుగోస బిజెపి భరోసా..!




బిజెపి కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**ధరూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో రైతుగోస బిజెపి భరోసా కార్నర్ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణమ్మ ఆదేశాల మేరకు ధరూర్ మండలంలో బూత్ నంబర్లు 63,6365 శక్తి కేంద్రంలో కార్నర్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల బిజెపి అధ్యక్షుడు సి. రాజేష్, ధరూర్ మండల సీనియర్ నాయకుడు రామచంద్రరెడ్డి, జిల్లా కో ఆర్డినేటర్ సురెందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ధరూర్ కిష్టప్ప, బురెడ్డిపల్లి నరసింహచారి, సారాయి తిమ్మారెడ్డి, బూత్ కమిటి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, బూత్ కమిటి మెంబర్లు కొండేటి వీరేష్, జి. నర్సింలు, వనం భాయ్ శివరెడ్డి, బోయ రాములు, బోయ ఆంజనేయులు, వై. సత్యారెడ్డి, మాజీ సర్పంచ్ చిన్నారెడ్డి, తిమ్మారెడ్డి, ఆర్. గోవర్ధన్, కె. మురళి, నర్సిరెడ్డి, సి. వీరేష్, ఎన్. పోల్‌కంటి, గ్రామ పెద్దలు,మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కార్నర్ సమావేశంలో పాల్గొన్న బిజెపి కార్యకర్తలు

## జాతీయ స్థాయి కరాటే పోటీలలో గెలుపొందిన అడ్డాకుల మండల విద్యార్థులు

**అడ్డాకుల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** జడ్చర్ల మున్సిపాలిటీలో సత్యనారాయణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 4వ జాతీయ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2023 పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుండి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడుకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు అడ్డాకల్ మండలానికి చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్, ఫోటోకాల్ కరాటే ఇండియాకు చెందిన విద్యార్థులు పాల్గొని,



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అద్భుతమైన ప్రతిభ చూపి, ప్రత్యర్థులను, చెమటలు పట్టించి బంగారు, వెండి పతకాలు సాధించాలని మాస్టర్ కురుమూర్తి యాదవ్ తెలిపారు. వీరిలో అండర్ 12 కటాస్ విభాగంలో ఎస్. గౌతమ్ బంగారు పతకాలు నందకిశోర్, కాంస్య పతకం సాధించారు. 10 సంవత్సరాల విభాగంలో కటాస్, జైవంత్, బంగారు పతకం రంజిత్, సిద్దు వెండి పతకం, 6 సంవత్సరాల కటాస్ విభాగంలో చరక్ చంద్ర వెండి పతకం సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి విద్యార్థులను అభినందించారు. వీరితోపాటు క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ విద్యార్థులను అభినందించారని మాస్టర్ కురుమూర్తి యాదవ్ తెలిపారు.

## సరదా సరదాగా విద్యార్థులతో సీఐ సీతయ్య

**మక్తల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ఆయన ఒక పోలీస్ ఆఫీస్, ఒక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అన్న విషయం మరిచిపోయారు. ఇదేంటి లా అంటున్నారు అను కుంటున్నారా వాస్తవం. మక్తల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సీతయ్య క్రికెట్ బ్యాట్ పట్టి విద్యార్థులతో ఆదివారం ఉల్లాసంగా గడిపారు. వివరాల్లోకి వెళితే మక్తల్ సిఐ సీతయ్య ఉట్కూర్ పోలీస్ స్టేషనలో ఒక కేసు విషయంపై ఆ మండలానికి వెళ్లారు. అనంతరం తిరుగు ప్రయాణంలో ఓ దేవాలయం ఆవరణలో విద్యార్థులు క్రికెట్ ఆడుతూ కనిపించారు. సిఐ


విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడుతున్న సిఐ సీతయ్య

సీతయ్య ఆ విద్యార్థులను చూసి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ వెంటనే అక్కడికి వెళ్లారు. ఆ విద్యార్థులతో మమేకమవుతూ బౌలింగ్ చేస్తూ, బ్యాటింగ్ చేస్తూ విద్యార్థులను ఉత్సాహపరుస్తూ సరదాగా గడిపారు. అటుగా వెళ్తున్న వాహనదారులు, గ్రామస్తులు సీతయ్యను చూసి బిజీ షెడ్యూల్‌తో పోలీసు జాబ్ అంటేనే కత్తిమీద సాము లాంటిది. అలాంటి ఒక సిఐ విద్యార్థులతో కలిసి అందరిని సరదా పరుస్తూ క్రికెట్ అందరిని అబ్బురపరిచింది. విద్యార్థులతో సిఐ సీతయ్యను చూసి నిజంగా ఈయన పోలీస్ ఆఫీసర్ అంటూ పొగిడారు.

## కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తాం...

**వెల్దండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ అన్నారు. వెల్దండ మండలం పోతేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన హత్ సే హత్ జోడో కార్యక్రమాన్ని మోతిలాల్‌నాయక్ ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న, చేపట్టిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేదల పక్షంలో ఎన్నో సంక్షేమ


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

పథకాలను తీసుకొచ్చి దిగ్విజయంగా అమలు పర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు మాయ మాటలు చెప్పి మోసగిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొని రావడానికి ప్రతి కార్యకర్త నడుం బిగించి కృషి చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, కొండలుయాదవ్, ఈరన్నగౌడ్, చంద్రయ్య, రవిగౌడ్, గణపతి, బుచ్చయ్యగౌడ్, వెంకటయ్య, బాలయ్య, కృష్ణయ్య, వరుణ్‌శ్రీ, సాయిబాబు, మహేష్ తదితరులు ఉన్నారు.

## అగ్నికి ఆహుతైన గుడిసె బాధితులకు ఆర్థిక సాయం

**అయిజ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన గుడిసె బాధితులకు ఆదివారం మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు సంకాపురం రాముడు రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే గ్రామ సర్పంచ్ గోపాలకృష్ణ యాదవ్ రూ. 5 వేలు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద రైతు గుడిసె అకాల ప్రమాదంలో కాలిపోయి వీధిన పడ్డారని వారిని ఆదుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే అబ్రహంతో


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

చరవాణిలో మాట్లాడి డబుల్ బెడ్‌రూం ఇల్లు మొదటి విడతలోనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చినట్లు బాధిత రైతుకు భరోసా ఇచ్చారు. వారి వెంట నాగరాజు పొలిటికల్ గోవర్ధన్, హనుమన్న, బైనపల్లి సర్పంచ్ రామలింగం, సర్పంచ్ ఠాగూర్ స్కూల్ కృష్ణలు ఉన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**వెల్దండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బెల్లె హరీష్ యాదవ్ ప్రమాద వశాత్తు విద్యుదాఘాతానికి గురై వెల్దండ మండల కేంద్రంలోని యెన్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమకూర్చిన రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి ప్రమాద బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఫౌండేషన్


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

తరుపున అన్ని విధాలుగా అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, గోపాల్‌నాయక్, శ్రీకాంత్‌రెడ్డి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఈ నెల 28 మండల సర్వసభ్య సమావేశం

**ఇటిక్యాల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మండల సర్వసభ్య సమావేశం ఈనెల 28వ తేదీ మంగళవారం మండల పరిషత్ సమావేశపు హాలులో ఉదయం 11 గం.లకు ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ రాఘవ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కో ఆప్షన్ మెంబర్ పంచాయతీ కార్యదర్శులు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపిడిఓ రాఘవ కోరారు.

# అధికార పార్టీ నాయకుల అరాచకాలు మానుకోవాలి..

**రాజకీయంగా ఎదుర్కోలేక బెదిరింపులు,దాడులు**

**నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు**

**ధరూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మండలంలోని ఆయా గ్రామాల్లో బిఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని వాటిని మానుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజా క్షేత్రంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో అధికార పార్టీకి చెందిన నాయకులు చేస్తున్న అరాచకాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. నాయకులను నమ్మి ఓట్లు వేసి గెలిపించింది అభివృద్ధి చేయడానికి మాత్రమే తప్ప దౌర్జన్యం చేయడానికి కాదని దీంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఏ తప్పు చేయని వారిపై ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ పేద వర్గాల ప్రజలపై అక్రమంగా కేసులు బనాయిస్తూ వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రధానంగా ధరూర్ మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో పేద వర్గాలపై అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు వారి అనుచరులను రాత్రి వేళల్లో ఇళ్లపైకి పంపించి, ప్రజలను బెదిరింపులకు గురిచేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో మీరు చేస్తున్న అక్రమాలను అనగా నాగర్‌దొడ్డి గ్రామంలో


మాట్లాడుతున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు

గుడిసెలు (షెడ్లు) వేసిన వాటిపై అక్రమంగా బిల్లులు ఎత్తిన విషయం, నాగర్‌దొడ్డి శ్రీ చెన్నబసవేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించిన భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకుని సాగు చేస్తున్న విషయాలన్ని త్వరలోనే ఆధారాలతో సహా ప్రజల ముందు ఉంచుతామని అన్నారు. ముందుగా గ్రామాలలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ధరూర్‌లో స్మశాన వాటిక, నెట్టెంపాడు గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా గుంతలమయమైన ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నాగర్‌దొడ్డి గ్రామంలో అర్హులైన వారికి ఇంకా ప్లాట్ల పంపిణీ చేయాలని, ద్యాగదొడ్డి గ్రామంలో గుడినిర్మాణం, గుడెందొడ్డిలో ఓ కాలనీలో తాగునీటి సమస్య, కోతులగిద్దలో ఇళ్లపైన కరెంటు తీగలు వేలాడిన దృశ్యాలు స్పష్టంగా కళ్లకు కట్టినట్లు కనబడుతుందని ఇతర గ్రామాలలో చాలా సమస్యలు ఉన్నాయని ముందుగా వీటన్నింటిని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు పరశురాముడు, మండల కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి తిప్పన్న, మండల నాయకులు జగదీష్, ధరూర్ గ్రామ అధ్యక్షుడు అడవి ఆంజనేయులు, నాయకులు దరప్ప, రామాంజనేయులు, శ్రీను, నెట్టెంపాడు లాలయ్య, గోపాల్, నర్సింహులు, పశుల నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థా దేవాలయాలను అభివృద్ధి పరచాలి..


పద్మనాభ స్వామి దేవాలయాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

**జల్లాఘణపురం,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** శిథిలావస్థలో ఉన్న హిందూ దేవాలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని బజరం గ్‌దళ్ మండల అధ్యక్షుడు బెస్ట్ శ్రీను ఆకాంక్షించారు. మండల కేంద్రంలో మహ్మద్ హుస్సేన్‌పల్లి ప్రధాన రహదారి పక్కగల పద్మానాభ స్వామి ఆలయాన్ని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో అల్లిపేటగుట్టపై గల పద్మనాభ స్వామి దేవాలయాన్ని బీజేపీ నాయకులు సందర్శించారు. మండల కేంద్రంలో గల పురాతన కట్టడాలను ఏ విధంగా ఐతే అభివృద్ధి చేస్తున్నారో అదే విధంగా శిథిలావస్థలో ఉన్న ఆలయాలను అభివృద్ధి చేసి హిందూ భక్తులకు దేవుడి దర్శనార్థం అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేపీ మండలశాఖ డిమాండ్ చేసింది. గత కొన్ని సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉన్న దేవాలయాలు, దేవాదాయ శాఖ పురావస్తుశాఖ కు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. హిందువుల మనోభావాలతో ఆడుకోవద్దని కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేవాదాయ శాఖ హిందువుల నుండి వచ్చే డబ్బును మైనార్టీ సంతుష్టి కరణ కొరకు ఖర్చు పెడుతుంది కానీ పురాతన దేవాలయాల అభివృద్ధికి ఎందుకు నోచుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ ఆలయ అభివృద్ధి కోసం పురావస్తు శాఖ ఏడీ ని కలిసి లిచతపూర్వకంగా వినతిపత్రం ఇవ్వడానికి, ప్రజల పక్షాన ఎంతవరకు ఐనా పోరాటం చేయడానికి బీజేపీ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాంరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు,శివశంకర్, మండల ఉపాధ్యక్షులు రాంచందర్, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, బీజేపీ నాయకులు శాంతయ్య, కొండల్‌రాములు నాయక్, శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేములలో ప్రమాదవశాత్తు కళ్లందొడ్లు దగ్ధం రూ.60 వేల ఆస్తినష్టం

**ఇటిక్యాల, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేముల గ్రామ సమీపంలో గుర్తు తెలియని కొందరు ఆకతాయిలు సిగరెట్లు తాగి ముళ్లపొదల్లో పడేయగా గాలికి మంటలు కళ్లందొడ్లకు వ్యాపించగా పశుగ్రాసం దగ్ధమైన సంఘటన ఆదివారం మధ్యాహ్నం మండల పరిధిలోని వేముల గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ఘటనలో 60 వేల రూపాయల ఆస్తినష్టం వాటిల్లిందని బాధితులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ సమీపానికి సంబంధించిన అగ్ని ప్రమాదాన్ని పసిగట్టే లోపు కళ్లందొడ్లకు మంటలు వ్యాపించగా జీవరత్నం, రాజేష్,రాము, మరో వ్యక్తికి సంబంధించిన పశుగ్రాసం వారి కళ్లముందే బూడిద కావడంతో వారు కన్నీరుమున్నీరయ్యారు. పశువులకు వేల రూపాయలు పెట్టి పశుగ్రాసం కొనుగోలు చేసి నిల్వ చేసుకోగా కొందరు ఆకతాయిలు చేసిన ఘటనతో ఇలాంటి ఘటన జరిగిందని బాధితులు ఆవేదన చెందుతున్నారు. ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న కోదండపురం ఎస్సై వెంకటస్వామి


వేముల గ్రామం ఎస్సీ కాలనీ సమీపంలో ప్రమాదవశాత్తు పశుగ్రాసం దగ్ధం కాగా పరిశీలిస్తున్న ఎస్సై

పోలీస్ సిబ్బంది వేముల గ్రామానికి చేరుకుని పరిశీలించి మంటలు వ్యాప్తి చెందకుండా వాటర్ ట్యాంకర్ ద్వారా గ్రామస్తులు అందరు కలిసి మంటలను పూర్తిగా ఆపేశారు. అంతలోపే గద్వాల నుండి ఫైరింజన్ కూడా ఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తి ఆర్పేశారు. ఎస్సీ కాలనీకి అతి సమీపంలో కళ్లందొడ్లు ఉండడంతో మంటలు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్తగా కాలనీవాసులు నీటిని చల్లారు. అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పిందని ఎస్సీ కాలనీ వాసులు తెలిపారు.

# పనస పంట..సిరులు వెంట..

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** ప్రపంచంలో లభించే అతిపెద్ద పండు పనస. దీనికి భారతదేశం పుట్టినిల్లుగా చెబుతుంటారు. ఈ చెట్లను కొందరు పొలం, ఇంటి పెరటిలో పెంచుతుంటారు. పనస చెట్టులోని అన్ని భాగాలు ఆహారం, ఔషదం, మేత ఇలా ఏదో విధంగా పనికొస్తాయి.దీని కలపను కూడా ఫర్నిచర్ తయారీలో ఉపయోగిస్తుంటారు. మిగతా పండ్ల జాతులతో పోలిస్తే పనస సాగు చాలా సులువని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ సాగుకు రసాయానాలు, పురుగు మందుల వాడకం కూడా పెద్దగా ఉండదు. ప్రత్యేక యాజమాన్య పద్ధతులు కూడా అవసరం లేదు. కరువు సందర్భాలను సైతం కొంతవరకు తట్టుకొని దిగుబడిని ఇస్తుంది. పనస కాయ లేతగా ఉండి పక్వానికి రాకముందు కూరగాయగా పచ్చళ్ల తయారీ వాడటమే కాకుండా మాగిన పండ్లను చిప్స్, జామ్. హల్వా తయారీల్లో కూడా



ఉపయోగిస్తారు. పనస లోని గింజలను మనం తినగా వదిలేసిన భాగాలను పశుమేతగా కూడా ఉపయోగిస్తుండడంతో పనసకు మంచి డిమాండ్ ఏర్పడింది. దీంతో ఈ సాగుకు రైతులు ముందుకు వస్తున్నారు.

**కాఫీ తోటల్లో అంతరాయంగాపనస సాగు చేస్తుంటారు" పనసలో మెళుకువలు..**

పనస సాగు చేయడానికి ఒండ్రు, ఎర్రమట్టి నేలలు అనుకూలంగా ఉంటాయి. క్షార స్వభావం కలిగి, నీరు నిలిచే నేలల్లో పనస ఎదుగుదల అంతగా ఉండదు. ఇది నీటి ఎద్దడిని కూడా తట్టుకోలేదు. సాధారణంగా విత్తనాల ద్వారా మొలకెత్తించిన మొక్కలు కాకుండా అంట్ల మొక్కలు నాటితే త్వరగా కాపు వస్తుంది. మొక్కలు, వరుసల మధ్య 10మీటర్ల దూరం పాటించాలి. జూన్ నుండి ఆగస్టు మధ్యలో ఏడాది వయసున్న మొక్కలను నాటుకోవాలి. మొక్కలు నాటితే 5-6ఏళ్లకు, నారు మొక్కలు నాటితే 8ళ్లకు కాపు వస్తుంది. డిసెంబర్ నుంచి జనవరిలో పూత మొదలవుతుంది. ఇక దిగుబడి విషయానికొస్తే..పదేళ్లకు పైబడిన చెట్ల నుంచి దాదాపు 50నుంచి 250 కాయల వరకు కాసే అవకాశం ఉంది. ఒక్కో కాయ దాదాపు 5నుంచి20 కిలోలకు పైనే బరువు ఉంటుంది. మేలైన యాజమాన్య పద్ధతులు అనుసరిస్తే ఎకరాకు 10టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** ధన్వంతరి ఫార్మసి కళాశాల, విరాట్ ఆసుపత్రి మహబూబ్‌నగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో తాడూర్ మండలం భలాన్‌పల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు గ్రామ సర్పంచ్ పాలుట్ల అశోక్ తెలిపారు. వైద్య శిబిరంలో ధన్వంతరి కళాశాల ప్రిన్సిపాల్ యశోద, వైస్ ప్రిన్సిపాల్, వైద్యులు నాగేందర్, లక్ష్మిశైలజలు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో రోగులకు రక్త పరీక్షలు, షుగర్, బీపీ పరీక్షలను భిఫార్మసి తృతీయ సంవత్సరం విద్యార్థులు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు అందించారు. వైద్య శిబిరంలో మొత్తం 230 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామంలో వైద్య శిబిరం


వైద్య శిబిరానికి హాజరైన గ్రామస్తులు

నిర్వహించిన ధన్వంతరి ఫార్మసీ, విరాట్ ఆసుపత్రి వైద్యులకు గ్రామ సర్పంచ్ అశోక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సొంత గ్రామంలో లైబ్రరీని ప్రారంభించిన అవుటి జగదీశ్వర్



**మక్తల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** పుట్టిన ఊరు, చదువుకున్న పాఠశాలపై మమకారంతో తిరిగి గ్రామానికి ఏదైనా చేయాలనే తపనతో రిటైర్డ్ డిఈఓ అవుటి జగదీశ్వర్ తన సొంత గ్రామం అయిన నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామంలో ఫిబ్రవరి 25 నాడు పుస్తక పఠనం కేంద్రం (లైబ్రరీని) ప్రారంభించుకున్నారు. అవుటి సిద్దన్న 111వ జయంతి సందర్భంగా ఈ గ్రంథాలయాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. చదువుకున్న యువతకు వివిధ పోటీ పరీక్షల సన్నద్ధతకు ఉపయోగపడే విధంగా దాదాపు 5 వేలకు పైగా పుస్తకాలు, మాస పత్రికలు, కంప్యూటర్, ఫర్నీచర్ ఈ గ్రంథాలయంలో జగదీశ్వర్ స్వయంగా తన సొందత ఖర్చులతో సమకూర్చడం గమనార్హం. తాను పుట్టి పెరిగిన గ్రామం, పాఠశాలకు ఏదో ఒకటి చేయాలనే తపనతో ఎంతో మంది విద్యార్థులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలనే సంకల్పంతో లైబ్రరీ ఏర్పాటు చేశారు. దీనికి తోడు వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడంలో ఇతను ఎప్పుడు ముందుంటారు.

## ఘనంగా హంసవాహన తెప్పోత్సవం...




**వెల్దండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** గుండాల అంబరామలింగేశ్వరస్వామి ఉత్సవాలు శివరాత్రి నుంచి కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారిని హంసవాహనంపై తెప్పోత్సవంపై ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. నాగబలి పూజలతో పాటు పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై అంబరామలింగేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ప్రసాద్, అర్చకులు బాలస్వామి శర్మ, కృష్ణయ్యశర్మ, ప్రసాద్ శర్మ, శివప్రసాద్ శర్మ, నరహరిశర్మ, సురేష్‌శర్మతో పాటు తదితరులు ఉన్నారు.

## బస్సు - కారు ఢీ... తప్పిన ప్రమాదం..

**వెల్దండ, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** వెల్దండ మండలం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై పెద్దాపూర్ గ్రామ సమీపంలో బస్సు-కారు ఢీ కొన్న సంఘటనలో ఎవ్వరికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేని సంఘటన ఆదివారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే...కల్వకుర్తి డిపోకు చెందిన హైదరాబాద్ నుంచి కల్వకుర్తికి వస్తున్న ఏపీ 36 జెడ్ 0068 నెంబరు గల బస్సు ముందున్న బైక్‌ను ఓవర్ టెక్ చేసే క్రమంలో కల్వకుర్తి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారును ఢీకొట్టింది. బస్సు వెనుకాల వస్తున్న మరో కారు కూడా ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టింది. ఈ ఘటనలో కార్లు ధ్వంసమయ్యాయి. ఎవరికి ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకపోవడంతో వాహనదారులు, ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు. కారు యజమాని ఇస్లావత్ లష్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## ఘనంగా మల్లయ్య పండుగ



**కల్వకుర్తి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపల్‌లోని సిలార్‌పల్లిలో యాదవుల ఆరాధ్య దైవం మల్లయ్య, ఎల్లమ్మ పండుగను అంగరంగా వైభవంగా కొనసాగించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మల్లయ్య పండుగను ప్రధాన అర్చకులు చేతుల మీదుగా వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగా వైభవంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం చూసేందుకు యాదవ సోదరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. స్వామి వారి కళ్యాణోత్సవానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలంలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరంభక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామానికి చెందిన వాణికి మంజూరైన రూ.42వేలు, పద్మకు మంజూరైన రూ.24వేలు, అర్జున్‌కు మంజూరైన రూ.26వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం సహాయనిధి అంటే ఇంతకు ముందు ఎవ్వరికి తెలియదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సీఎం సహాయనిధి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి కొంత ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పాలకుర్తి ఉంచి పట్నం వరకు కొనసాగుతున్న పాదయాత్ర ఈ నెల 28న నిర్వహించే ముగింపు సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బత్తుల వెంకటేశ్వర్లు హజరై మాట్లాడారు. ఫిబ్రవరి 12న పాలకుర్తి నుంచి పట్నం వరకు చేపడుతున్న పాదయాత్ర కార్యక్రమం ఇందిర పార్క్ వద్ద ఈ నెల 28న ముగుస్తుందని, పాదయాత్ర కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పొదిలె రామయ్య, వెలిగొండ రాములు, మల్లేష్, మైబుస్, మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.




## మార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశను సన్మానించిన ముదిరాజ్‌సంఘం నాయకులు

**దేవరకద్ర,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** దేవ రకద్ర వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ విజ యవెంకటేశ్‌ను ఆదివారం స్థానిక ముదిరా జ్‌సంఘం నాయకులు ఘనం గా సన్మా నించారు. దేవరకద్రలోని తెలుగువాడలో నున్న నరసింహ్మస్వామి దేవస్తానం వద్ద ఈ సన్మానకార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మెన్ విజ యవెంకటేశ్‌కు పూలమాలలు వేసి శాలు వాలతో ఘనం గా సత్కరించారు. స్వీట్లు తినిపించి ఓ సంబరంలా ఈ సన్మానమహోత్స వాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముది రాజ్ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజమూరి శ్రీనివాసులు,జిల్లా నాయకుడు రఘువీరవర్మ, నాయకులు వెంకట్రాములు,బుచ్చన్న, చెన్నప్ప, నరేశ్,టైలర్ లక్ష్మీనారా యణ,అంజనేయులు, జి.నరేశ్,అంజి, అంజనేయులు,జంగం కొండన్న,రాములు,ఊషన్న,సాయిలు,చంద్ర,నరహరి,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తిలో కమాన్ చౌరస్తాలో బొడ్రాయి ప్రతిష్ట..

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో కమాన్ చౌరస్తాలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సం ఉంటుందని 15వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బండారు కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. నేటి నుండి మార్చి 1వ తేదీ వరకు పూజా కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. నేడు ఉదయం 11గంటలకు గణపతి పూజ, ఋత్విగ్యరణం, యాగశాల ప్రవేశం, రక్షా బంధనం, నవగ్రహ సహితవాస్తు పూజ, సర్వతోభద్ర మండలి పూజ, యోగిని పూజ, జలాధివాసం అగ్ని ప్రతిష్ట, పర్యగ్నికరణం, మంగళహారతి, 28వ తేదీన ఉదయం 9గంటల నుండి ఆవాహిత దేవతా పూజలు, హోమాలు. ధాన్యాదివాసం, శయ్యధివాసం, మంగళహారతి, 1వ తేదీన ఉదయం 8గంటల నుండి ప్రతిష్టా హోమాలు, మహాస్వపనం, యంత్రం ప్రతిష్ట, మహాబలి, పూర్ణాహుతి, ఆశీర్వచనం ఈ పూజ కార్యనరకమాలకు బొడ్రాయి ప్రతిష్ట లో భక్తులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొని ఆశీతలాదేవి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

## దేవరకద్రలో కల్వకన్నయ్యశెట్టికి ఘనసన్మానం

**దేవరకద్ర,ఫిభ్రవరి 26 ప్రభాతవార్త:** దేవరకద్రలో శనివారం రాత్రి స్థానిక ఆర్యవైశ్యనాయకుడు కల్వకన్నయ్యశెట్టిని ఘనంగా సన్మానించారు. నారాయ ణపేట జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కల్వకన్నయ్యశెట్టిని ఎన్ను కొన్న సందర్భంగా స్థానిక వాసవిమాత అలయంలో ఆర్యవైశ్య సంఘం అధ్వ ర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా కల్వకన్న య్యశెట్టి దంపతులను ఘనంగా సన్మా నించారు.పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యసంఘం నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.అర్చకుడు హరిశంకశర్మ దంపతుల అధ్వర్యంలో కూడ కల్వకన్నయ్యశెట్టి దంపతులను ఘనంగా సన్మానించారు.

## ఘనంగా యువ నాయకురాలు డికె స్నిగ్ధారెడ్డి జన్మదిన వేడుకలు

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని బాల సదనములో డికె స్నిగ్ధారెడ్డి యూత్ ఆధ్వర్యంలో జోగు లాంబ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధారెడ్డి జన్మదిన వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, మాజీ మున్సి పల్ చైర్మన్ టపాల క్రిష్ణవేణి రామాంజనేయులు, గద్వాల పట్టణ అధ్యక్షులు బండల వెంకట్రాములు పాల్గొని పిల్లలతో కలిసి కేక్ కట్ చేయ డం జరిగింది. కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నాగేందర్ యాదవ్, మున్సి పల్ కౌన్సి లర్ రజక జయ శ్రీ, మాజీ కౌన్సి లర్లు భాస్కర్‌యాదవ్, తుమ్మల నర్సి ంహులు, టిఎన్ఆర్ జగదీష్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెమలికంటి రామాంజనేయులు, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గోసాయి హరిప్రసాద్, చాకలి నర్సి ంహులు, సాయి, ప్రవీణ్, రంజిత్, మోహన్ యాదవ్, ప్రమోద్, ప్రదీప్, శివశంకర్, డికె స్నిగ్ధారెడ్డి యూత్ తదితరులు పాల్గొన్నారు.

## జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ

**పదర,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** పదర మండల పరిధిలోని ఉడిమిళ్ల గ్రామానికి చెందిన కేతావత్ గోరి వారి గుడిసె ప్రమాదవశాత్తు శుక్రవా రం కాలిపోవడంతో వారికి అండగా జీబీఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం మద్దిమడుగు ఆలయ కమిటి చైర్మన్ డా. విష్ణుమూర్తి, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ వారికి 50 కేజీల బియ్యం, 2 కేజీల నూనె, 2 కేజీల ప ప్పు, 2 కేజీల ఉల్లిగడ్డ, చింతపండు తది తర నిత్యావసర సరుకులు, కూరగాయ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ ఎవరికి ఏ ఆపద వచ్చి మనందరికి జీబిఆర్ చారిటబుల్ ట్రస్టు ఎప్పుడు కూడా అండగా ఉంటుందని తెలిపారు. ఆపదలో ఉన్న వారిని అన్ని విధాలుగా ఆదుకుని వారికి తోడుగా ఉంటామన్నారు. బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షు లు రాజు గద్దల, గ్రామ రైతు కమిటి అధ్యక్షులు దుద్యానాయక్, డిప్యూటి సర్పంచ్ శివ, వెంకటల క్ష్మి,నల్లగొండ రవి, వెంకటనర్సు, గద్దల పర్వతాలు, గోవిందు, కృష్ణ, లాలయ్య, వెంకటయ్య, రవినాయక్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ బయలుదేరిన బీఎస్పీ సైన్యం...

**వీపనగండ్ల,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:** ఆదివారం అలంపూర్ లో బీఎస్పీ కోసం చేపట్టిన బహుజన సమాజ్ పార్టీ సభకు వీపనగండ్ల మండల కేంద్రం నుండి అన్ని గ్రామాల కార్యకర్తలను కలుకొని ఆదివారం మీటింగ్ కు బయలుదేరడం జరిగింది, వీపనగండ్ల గ్రామ బీఎస్పీ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ రావాలన్న అదే విధంగా ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందాలంటే నిరుద్యోగులకు రూ.10లక్షల ఉద్యోగాలు కావాలనుకుంటే, పోడు భూములకు పట్టాలు కావాలంటే ఇంటింటికి ఎకరం భూమి పేదవాళ్లకు పంచాలంటే అది ఒక బీఎస్పీ అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్ ఆధ్వర్యలో అమలవుతుందని అన్నారు. ఆర్.ఎస్.ప్రవీణ్ సారథ్యంలో అలంపూర్ మహాసభకు ప్రజలు, యువత పెద్దఎత్తున తరలిరావాలని ఈ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంకా వైస్ ప్రెసిడెంట్ విజయ్, సెక్రటరీ గడ్డమీది శివ, జనరల్ సెక్రటరీ తప్పెట కృష్ణయ్య, జనరల్ సెక్రటరీ గడ్డమీది శ్రీరాములు, ప్రవీణ్, అభిషేక్, తిరుపతయ్య, రాములు పాల్గొన్నారు.

# ఆలూరు పునరావాస గ్రామం అయినప్పటికి పలు సమస్యలు

**పూడికతీయ తీయని మురికి కాలువలు.. సిసి రోడ్ల నిర్మాణం శూన్యం**
**పాఠశాలకు ప్రహరీగోడ లేక విద్యార్థులకు తాగునీరు లేక ఇబ్బందులు**
**పల్లెనిద్ర నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్**



గ్రామంలో రాత్రివేళల్లో పల్లెనిద్ర చేస్తున్న నాయకులు


గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు

**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** గట్టు మండలంలోని ఆలూరు గ్రామంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా రాత్రి బస చేసి ఉదయాన్నే గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంగా గ్రామస్తులు గొంగళ్ల రంజిత్‌కుమార్ దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చారు. ర్యాలంపాడు రిజర్వాయర్ కోసం తమ భూములను, తమ గ్రామాన్ని పోగొట్టుకున్న ఇప్పటికి మాకు న్యాయం చేయలేదని పునరావాసంగా మాకు కేటాయించినటువంటి గ్రామంలో ఇప్పటిదాకా ప్రభుత్వం గుడి, చర్చి మసీదు నిర్మాణం చేపట్టలేదని తాత్కాలింగా ఏర్పాటు చేసుకున్నామని, గుడికి కేటాయించిన స్థలాన్ని కొందరు వ్యక్తులు గుడి నిర్మాణం చేపట్టకుండా ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారని, ఏ శుభకార్యం చేయాలన్నా గుడిలేక గ్రామ దేవతలు లేక బొడ్రాయి లేక ఇబ్బందులు పడుతున్నామని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం లేదని, మురుగు కాలువ నిర్మాణం ఏర్పాటు చేసిన ఎక్కడికక్కడ పూడికతీత తీయకుండా ఉన్నారని దీంతో పిచ్చి మొక్కలతో, కంపలతో, జమ్ముతో కాలువలు పూడుకుపోయాయని అన్నారు. గ్రామంలో ఇప్పటికి కొందరికి త్రాగునీరు అందడం లేదని అలాగే వ్యవసాయ పొలాలకు బాటలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. పాఠశాలల్లో ప్రహరీగోడ లేక తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు, బాత్‌రూంలు లేక మహిళలు, పెద్దలు, వృద్ధులు, చెంబులతో బయటికి వెళ్లాల్సి న పరిస్థితి ఉందని గొంగళ్ల రంజిత్‌కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన మాట్లాడుతూ పునరావాస కేంద్రంగా ఏర్పడినప్పటి గ్రామంలో ఇప్పటికి ఇలాంటి పరిస్థితులు ఉన్నాయంటే ఈ పాలకుల చిత్తశుద్ధి ఏంటో తెలుస్తుందని, గ్రామంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాల్సి న బాధ్యత పాలకులపై, అధికారులపై ఉన్నదని అన్నారు.

రాబోయే రోజుల్లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధమవుతామన్నారు. కార్యక్రమంలో గట్టు మండల అధ్యక్షుడు బలరాం, ఉపాధ్యక్షుడు దయాకర్, నాయకులు వెంకటరాములు, జమ్మన్న రఘుపతి నరసింహులు, విష్ణు, ప్రేమ్‌రాజ్, రంగస్వామి, మీసాల కృష్ణన్న, గోపాల్, గుండన్న, ఆశన్న, నేతన్న, భూపతి నాయుడు, దొడ్డన్న, ఎల్లేష్, సుదర్శన్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అండతోనే పులిగుట్టపై తవ్వకాలు..!

**గుంటనక్కలా వ్యవహరిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ బిసి పొలిటికల్ జెసి చైర్మన్ రాచాల యుగందర్‌గౌడ్**




ధర్నాలో పాల్గొన్న యుగంధర్‌గౌడ్




పోలీసులతో మాట్లాడుతున్న యుగందర్‌గౌడ్

**కొత్తకోట, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే అండతోనే పులిగుట్టపై తవ్వకాలు ప్రారంభించారని బిసి పొలిటికల్ జెఎసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగందర్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం కొత్తకోట మండల అమడబాకుల గ్రామంలోని పులిగుట్టపై మైనింగ్ తవ్వకాలకు వ్యతిరేకంగా గ్రామస్తులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి హాజరైన రాచాల మాట్లాడుతూ మైనింగ్ తవ్వకాలకు సంబంధించిన అనుమతులు 20 ఏళ్ల క్రితం ఇచ్చారని, అప్పటికి ఇప్పటికి పరిస్థితులు వేరుగా ఉన్నాయని ఈ 20 ఏళ్లలో ఏనుకుంట రిజర్వాయర్, ప్రభుత్వ మోడల్ స్కూల్, కెజిబివి పాఠశాల నిర్మించారని, 33 కెవి సబ్ స్టేషన్ కూడా ఈ గుట్ట కూడా సమీపంలోనే ఉందని, మైనింగ్ కోసం బ్లాస్టింగ్ చేస్తే వాటి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇవన్ని పరిగణనలోకి తీసుకుని మైనింగ్ లీజును రద్దు చేయాలని గ్రామస్తులు కలెక్టర్‌ను కలిసి 15 రోజులైనా ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. గ్రామానికి చెందిన వనపర్తి జడ్పీ వైస్ చైర్మన్ గుంటనక్కలా వ్యవహరిస్తూ తవ్వకాలకు సహకరిస్తున్నాడని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గ్రామం మొత్తం రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేస్తుంటే స్థానిక ఎమ్మెల్యే, మండల ప్రజా ప్రతినిధులు కనీస సోయి లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పులిగుట్టను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి మైనింగ్ తవ్వకాలకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**కలెక్టర్ రావాలంటూ ధర్నా...**

కలెక్టర్ రావాలంటూ దాదాపు 5 గంటల పాటు ఎండసైతం లెక్కచేయకుండా గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఆందోళన ఉద్రిక్తమవడంతో స్థానిక తహసిల్దార్, ఎస్సై వచ్చి గ్రామస్తులతో మాట్లాడగా పనులు నిలిపివేస్తేనే ఆందోళన విరమిస్తామని తెగేసి చెప్పడంతో, అధికారులు కాంట్రాక్టర్లతో మాట్లాడి తవ్వకాలకు సంబంధించిన మిషన్లు అక్కడినుంచి పంపించి వేయడంతో గ్రామస్తులు శాంతించి ధర్నా విరమించారు. ఈ ధర్నా కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుచ్చన్న, బిసి పొలిటికల్ జెఎసి మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, బిజెపి నాయకులు భరత్‌భూషణ్, బాలమణెమ్మ, కాంగ్రెస్ నాయకులు నరెందర్‌రెడ్డి, బీచుపల్లి యాదవ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఆకుల రాములు యాదవ్, సురెంద్రాచారి, ప్రకాష్‌శెట్టి, చంద్రశేఖర్‌చారి, నగేష్, అశోక్, నాగరాజుగౌడ్ తదితర గ్రామస్తులతో పాటు గ్రామ మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు కార్డెన్ సెర్చ్..



కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

**ధరూర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తు న్నట్లు గద్వాల సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం ధరూర్ మండల కేంద్రంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా ఫోన్‌లో ఓటిపిలు అడిగితే చెప్పరాదన్నారు. ఆన్‌లైన్‌లో తక్కువ ధరల పేరిట మోసం జరుగుతుందన్నారు. సైబర్ మోసాలకు గురైతే 1930 నంబర్‌కు లేదా 100కు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాల్లో యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే జరిమానాతో పాటు జైలుశిక్షణ ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. తమపై వేధింపులకు మహిళలు నిర్భయంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. యువత చదువుపై శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్లు వేస్తున్నదని చెప్పారు.వాహనాలు నడిపేవారు అన్ని ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. సరైన పత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు. పలువురితో పెండింగ్ చలాన్లు కట్టించారు. కార్యక్రమంలో ధరూర్ ఎస్సై కర్నెశేఖర్‌రెడ్డి, మల్దకల్, గద్వాల రూరల్ ఎస్సైలు ఆర్. శేఖర్, బి. ఆనంద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోడేరు ఎస్ఐ నరేందర్‌రెడ్డిపై చర్య తీసుకోవాలి...


నిరసన తెలుపుతున్న కేవీపీఎస్ నాయకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో కోడేరు ఎస్ఐ నరేందర్‌రెడ్డిపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ పట్ల అసభ్యంగా ప్రవర్తించి అవమానించారని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పోరాడే నాయకులు ప్రజా సమస్యలను తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే సమస్యను పరిష్కరించాల్సి న ఎస్ఐ అవమానకరంగా ప్రవర్తించడం సిగ్గుచేటు కరమన్నారు. ప్రజా సంఘాల నాయకుల పట్ల, ప్రజా ఉద్యమాల పట్ల, ప్రజా సమస్యల కోసం పోరాడే నాయకుల పట్ల అవమానకరంగా ప్రవర్తించడం పోలీసులకు తగదని ఆయన అన్నారు. ఎస్ఐ వెంటనే నరసింహకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర వ్రహిస్తామన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, కృష్ణ, చంద్రయ్య, రాములు, రవి, బాలు, చిన్నయ్య తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**తిమ్మాజిపేట మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బాధితుడు శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడు శ్రీనివాస్‌రెడ్డికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


బాధితుడు శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

## ప్రభుత్వ పాఠశాలకు నిధులు మంజూరైన ఎమ్మెల్యేకు సన్మానం



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త:**తాడూర్ మండలం ఆకునెల్లికుదురు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవనానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి రూ.50లక్షల నిధులు మంజూరు చేశారు. పాఠశాల భవనానికి నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు ఆదివారం ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అటవీ ప్రాంతాలకు వీధి కుక్కల తరలింపు



**గద్వాల ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని 10,11,27,28,37వ వార్డులో, పలు ప్రాంతాలలో కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడగా సంచరిస్తున్న వీధి కుక్కలు రోడ్ల వెంట వెళ్లే వారిపై, చిన్నారులపై దాడులు చేస్తుండడంతో ఈ విషయాలను వాట్సాప్, ఫోన్ కాల్స్ వచ్చిన కథనాలకు మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ స్పందించి వెంటనే వాటిని రాజమండ్రి నుంచి వచ్చిన జంతు సంరక్షణ వాలంటీర్ల ద్వారా పట్టణంలో ఉన్న వీధి కుక్కలను అటవి ప్రాంతాలకు తరలించారు. ఈసందర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ గద్వాల పట్టణంలోని పట్టణ ప్రజలు, చిన్నారులు, వాహనదారులు తిరిగే ప్రదేశాలలో వీధి కుక్కలు మీదికొస్తున్నాయి. వాహనదారులకు అడ్డురావడం, వాటిని తప్పించబోయి వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇకమీదట ఇలా జరగకుండా పట్టణ ప్రజలకు ఇబ్బందులు సృష్టించకుండా ఉండాలని మొత్తం 51 వీధి కుక్కలను జంతు సంరక్షణ వాలంటీర్ ద్వారా అటవి ప్రాంతాలకు తరలించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, జంతు సంరక్షణ వాలంటీర్లు పాల్గొన్నారు.